నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వికారాబాద్

ఆదివారం 26 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 26, 2023 | VIKARABAD | పేజీలు PAGES : 12



బొంరాస్‌పేట: జానకంపల్లిలో మాట్లాడుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి

అడగకున్నా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే..

కాంగ్రెస్ దౌర్జన్యాలకు భయపడకండి


మరోసారి నరేందర్‌రెడ్డిని గెలిపించి అభివృద్ధికి పట్టం కట్టండి

ఎన్నికల ప్రచారంలో గనులు, భూగర్భ వనరుల శాఖల మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి

## బీఆర్ఎస్‌తోనే

# మరింత ప్రగతి

బొంరాస్‌పేట, నవంబర్ 25 : బీఆర్ఎస్ గెలుపుతోనే మరింత అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరుల శాఖల మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఎనికేపల్లి, మహంతిపూర్, జానకంపల్లి, వడిచెర్ల, దుప్‌చెర్ల, మెట్లకుంట, తుంకిమెట్ల, బొంరాస్‌పేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలు అడగకున్నా అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. కొడంగల్ నియోజకవర్గంలోని గిరిజన తండాల్లో రూ.600 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తాండూరులో ప్రచారానికి వచ్చి ఆ రాష్ట్రంలో ఐదు గంటల కరెంటు ఇస్తున్నామని చెప్పారన్నారు. ఆ పార్టీకి ప్రజల్లో నమ్మకం లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో 15 మంది సీఎం అభ్యర్థులున్నారని, బీఆర్ఎస్‌లో కేసీఆర్ ఒక్కరే సీఎం అని, ముచ్చటగా మూడోసారి గెలిపించి హ్యాట్రిక్ అందించాలని కోరారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను వచ్చే జనవరిలోగా అమలు చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ దౌర్జన్యాలకు బీఆర్ఎస్ కార్యకర్తలు భయపడొద్దని ధైర్యంగా ప్రచారం చేయాలని, మరో మూడు రోజులు కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి వివరించాలని సూచించారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ పనిచేసే నరేందర్‌రెడ్డిని గెలిపించుకోవాలన్నారు.



3 గంటల కరెంటుతో బతుకులు ఆగం..

10 హెచ్‌పీ మోటర్లతో మోయలేని భారం

శనిలా దాపురించిన కాంగ్రెస్ పార్టీని తరిమికొడుతామంటున్న రైతులు

మళ్లీ కేసీఆరే రావాలి.. రైతు సంక్షేమం కొనసాగాలంటూ నినాదం

## కాంగ్రెస్ అంటేనే..

# కటిక చీకట్లు

**పదేండ్ల కిందటి కరెంటు కష్టాలు,** సాగు బాధలు ఇప్పటికీ కండ్లముందు కదలాడుతున్నాయని, కాంగ్రెస్‌కు ఓటేసి మళ్లీ ఆ కష్టాలను తెచ్చుకోబోమని జిల్లా అన్నదాతలు చెబుతున్నారు. బీఆర్ఎస్ సర్కార్ ఇస్తున్న పంట పెట్టుబడి, 24 గంటల ఉచిత విద్యుత్, సాగునీటితో దర్జాగా వ్యవసాయం చేసుకుంటున్నామన్నారు. కాంగ్రెస్ వస్తే మళ్లీ కరెంట్ కటకట తప్పదంటున్నారు. కాంగ్రెస్ హయాంలో రాత్రిళ్లు మోటర్లు పెట్టేందుకు బావుల వద్దకు వెళ్లి పాములు, తేళ్లు కుట్టి, విద్యుత్ షాక్‌కు గురై రైతులు ప్రాణాలొదిలిన ఘటనలు తలుచుకుంటేనే ఒళ్లు జలదరిస్తున్నదని వాపోతున్నారు. మూడు గంటల కరెంటు, 10 హెచ్‌పీ మోటర్లు అంటూ కాంగ్రెస్ నేతలు పూటకో మాట మాట్లాడుతుంటేనే పాతరోజులు గుర్తుకొస్తున్నాయన్నారు. రైతులపై అదనపు భారాన్ని మోపి రుణగ్రస్తులుగా చేసే కుట్రలను తరిమికొడుతామంటున్నారు. నాడు కరెంట్ ఎప్పుడొస్తదా అని రైతులు ఎదురుచూడాల్సిన దుస్థితి ఉండేదని, నేడు నిరంతర కరెంటుతో పండుగలా పంటలను సాగు చేసుకుంటున్నామన్నారు. వ్యవసాయంపై ఏమాత్రం అవగాహనలేని రేవంత్‌రెడ్డి ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని, ఆయనకు ఓటుకు నోటు, సీట్ల అమ్మకంపై ఉన్న శ్రద్ధ రైతుల సంక్షేమంపై లేదని ఘాటుగా విమర్శిస్తున్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే సాగు పొలాలన్నీ బీడు భూములుగా మారే ప్రమాదముందని, మళ్లీ బీఆర్ఎస్‌నే గెలిపిస్తామంటున్నారు. -వికారాబాద్, నవంబర్ 25(నమస్తే తెలంగాణ)

### కాంగ్రెస్‌తో రైతులకు కష్టాలే..




వ్యవసాయానికి మూడు గంటలు సరిపోతుందని కాంగ్రెస్ నాయకులు చెప్పడం సిగ్గుచేటు. సీఎం కేసీఆర్ వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఇచ్చి రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటున్నారు. మేము అధికారంలోకి వస్తే వ్యవసాయానికి 3 గంటలు ఇస్తాం.. 24 గంటల కరెంట్ అసలే అవసరం లేదనడం వారి ఝూటా మాటలకు నిదర్శనం. వారు అధికారంలోకి వస్తే రాష్ట్రం మరో 20 ఏండ్లు వెనక్కి వెళ్తుంది. అన్నదాతలకు అండగా ఉన్న సీఎం కేసీఆర్‌కు అండగా ఉండాలి.

**-రాంరెడ్డి, రైతు, గిర్మాపూర్, పెద్దేముల్**

సెంటర్ స్ప్రెడ్‌లో..

### మూడు గంటలంటే ఎండబెట్టుడే



వ్యవసాయానికి మూడు గంటల కరెంటు సరఫరా అంటే పంటలను ఎండబెట్టుకోవడమే. కాంగ్రెస్ వాళ్లు ఎవుసం తెలియక మాట్లాడుతున్నారు. మూడు గంటల కరెంటుతో పంటలకు ఎట్ల నీళ్లు పారిస్తరు. కాంగ్రెస్ పాలనలో కరెంటు కోసం అవస్థలుపడ్డాం. కేసీఆర్ సీఎం అయినంక కరెంటుకు ఫికర్ లేకుండా మంచిగా వస్తున్నది. ఎప్పు డంటే అప్పుడు చేనుకు పోయి పంటలకు నీళ్లు పారించుకుంటున్నాం.

**-వడిత్యా నర్సింగ్‌నాయక్, దేవులానాయక్‌తండా, బొంరాస్‌పేట**


## కౌలు చట్టంతో..

# రైతుబంధుకు మంగళం

బీఆర్ఎస్ మళ్లీ రావాలి.. ధరణి ఉండాలంటున్న అన్నదాతలు

**ధరణి పోర్టల్ తో** రైతులకు పారదర్శక సేవలందుతుండడంతోపాటు అవినీతి, అక్రమాలకు చెక్ పడింది. ఇంతటి ప్రాధాన్యమున్న ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తామని కాంగ్రెస్ నేతలు ప్రకటనలు చేయడంపై అన్నదాతలు భగ్గుమంటున్నారు. ధరణిని తీసేస్తే మళ్లీ డబుల్ రిజిస్ట్రేషన్లు, దళారుల వ్యవస్థ, అవకతవకలు చోటుచేసుకునే అవకాశముందని, రైతుల బతుకులు దినదినగండంగా మారనున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా రైతుబంధు పథకం నిలిచిపోయి అన్నదాతలు మళ్లీ అప్పులు చేసే పరిస్థితి వస్తుందని అసహనం వ్యక్తం చేస్తున్నారు. 'ధరణి'ని తీసేసి 'భూ మాత' పోర్టల్‌ను తెచ్చి పచ్చని పల్లెల్లో చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నదని మండిపడుతున్నారు. మళ్లీ బీఆర్ఎస్‌నే గెలిపించుకుంటామని, ధరణి పోర్టలే ఉండాలని రైతాంగం కోరుకుంటున్నది.

-వికారాబాద్, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ)



సెంటర్ స్ప్రెడ్‌లో..

### ధరణితోనే భూములు భద్రం



గత కాంగ్రెస్ హయాంలో ఎవరి భూములు ఎవరి పేరున ఉన్నాయో తెలియని పరిస్థితి ఉండే. ఒకే భూమి ఇద్దరికి రిజిస్ట్రేషన్లు జరిగేవి. రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే కార్యాలయాల చుట్టూ తిరిగి తిరిగి అలసిపోయేవారు. దళారులదే రాజ్యంగా సాగేది. ఇష్టానుసారంగా రిజిస్ట్రేషన్లు చేయడంతో ఇద్దరి మధ్య గొడవలు జరిగేవి. ధరణి పోర్టల్ రావడంతో ఎంతో మందికి భూమిపై భరోసా కలిగింది. ఎవరి భూములు వారు అమ్ముకోవాలన్నా.. వేలి ముద్ర ఆధారంగా రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతున్నది.

**-రవీందర్, పాతూరు, వికారాబాద్**

# ప్రగతి పథంలో..

తొమ్మిదన్నరేండ్లలో..

వికారాబాద్ జిల్లాలో కనీవినీ ఎరుగని అభివృద్ధి

జిల్లాకు మణిహారంగా మారనున్న మొబిలిటీ వ్యాలీ

ప్రభుత్వ మెడికల్ కాలేజీ, నర్సింగ్, ఆయుష్ కాలేజీలు..

పేదలకు చేరువైన నాణ్యమైన వైద్యసేవలు

అందుబాటులోకి ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్

పరిశ్రమల ఏర్పాటుతో రూ.1530 కోట్ల పెట్టుబడులు




9